నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
20 నవంబర్ 2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

**శ్రీ హరిహరక్షేత్రంలో వైభవంగా అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం**

వివరాలు 12 లో



**జిల్లా గ్రంథాలయంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



వివరాలు 6 లో

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు
# దారెక్కడ జగన్‌రెడ్డి...?



### టీడీపీ, జనసేన ఇంచార్జులు ముత్తుముల, బెల్లంకొండ

**గిద్దలూరు, మేజర్‌న్యూస్:**
అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారే తప్ప, ఒక తట్ట మట్టి పోసి ఒక్క గుంత కూడా పూడ్చ కుండా, దద్దమ్మ పాలన చేస్తున్నారని గిద్దలూరు టీడీపీ, జనసేన ఇంచార్జులు ముత్తుముల అశోక్‌రెడ్డి, బెల్లంకొండ సాయిబాబు జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నుండి నరవ వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు, పాములపల్లె వెళ్ళే రోడ్డుపై టీడీపీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సరైన రోడ్లు లేక రోడ్లన్నీ గుంతలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు మిగతాది 3లో..

## మేయర్‌గా గంగాడ సుజాత
# అనర్హురాలు

**ఒంగోలులో భూ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలి**

**మీడియాతో బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్**



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :**
మేయర్‌గా గంగాడ సుజాత అనర్హురాలని, మండువారిపాలెం భూములను జీపిఏ చేయించుకున్న ఆమెపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివార ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాలకుల తీరుపై ధ్వజమెత్తారు. మిగతాది 3లో..



ప్రపంచవరల్డ్ కప్ - 2023 ఇండియా, ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి
- ఒంగోలు, మేజర్‌న్యూస్

# పేదలందరికీ ఇళ్ల నిర్మాణమే నా లక్ష్యం

**పర్చూరు, మేజర్‌న్యూస్**
నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపట్టడమే నా లక్ష్యం, సంకల్ప మని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇంకొల్లు మండల కేంద్రంలోని బండకాలనీలో మన పల్లెకు మనఏలూరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. ఉమ్మడి కుటుంబా లలో పిల్లలకు వివాహాల అనంతరం చిన్న ఇళ్లలో నివాసం ఇబ్బంది కరంగా మారిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు శక్తివం చన



లేకుండా కృషి చేస్తానన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అర్హులైన అందరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి రూపాయిలు రెండు లక్షలు అందించేలా తెలుగు దేశం ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన చోట ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేసైన అర్హులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. మీ భవిష్యత్తు నా బాధ్యత అని అన్నారు. బండకాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతానని మిగతాది 3లో..

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపడతాం
- ప్రజలకు ఆమోదయోగ్యమైన చోట ఇళ్ల నిర్మాణం
- బండ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా
- కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడతా
- పేదల సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంది
- స్థలాలిచ్చి ఇల్ల నిర్మాణం చేసిన తర్వాతే మళ్ళీ రెండోసారి ఓటు అడుగుతా
- కల్తీ మద్యం మానేస్తేనే ఆరోగ్యం
- పేదల బలహీనతతో జగన్మోహన్‌రెడ్డి వ్యాపారం
- బండ కాలనీలో ఎమ్మెల్యే ఏలూరికి నీరాజనం
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

## వల్లు గోపి మృతదేహానికి నివాళులర్పించిన అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మీసేవ ఎదురు గణేష్ ప్లాజా ప్రొప్రైటర్ వల్లు గోపి మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురైన అన్నం సతీష్ ప్రభాకర్. కుటుంబ కలహాల నేపథ్యంలో బాపట్ల పట్టణం శృంగారపురానికి చెందిన వల్లు గోపి షాప్ లోనే ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య,అత్త మామ వేధింపులు భరించలేక తాను చనిపోతున్నట్టు సెల్ఫీ వీడియో తీసి సోదరి లక్ష్మికి, స్నేహితులకు పంపించాడు. తనపై అన్యాయంగా భార్య, అత్తా,మామ నగరం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశాడు. నగరం మండలం పూడివాడ కు చెందిన లాస్య తో ఏడాదిన్నర క్రితం వివాహమై ఏడు నెలల క్రితం పాప జన్మించింది. కుటుంబ కలహాల నేపథ్యంలో లాస్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. తన ఆస్తులు అమ్మి అప్పులు మొత్తం తీర్చాలని బల మరణానికి పాల్పడుతున్నందుకు క్షమించాలని సోదరి, తాతయ్య, మామయ్యను కోరాడు. ఈ విషయం తెలుసుకున్న అన్నం సతీష్ ప్రభాకర్ బాపట్ల ఏరియా వైద్యశాల పోస్టుమార్టం రూమ్ నందు గోపి మృతదేహానికి నివాళులర్పించారు.

## రోడ్లన్నీ గుంతల మయం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గుంతలు లేకుండా రాష్ట్రంలో ఒక్క రోడ్డు కూడా కనిపించడం లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. స్థానిక ఖాదర్ ఖాన్ సెంటర్లో గల బలుసుల పాలెం రోడ్డులో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి కార్యచరణలో భాగంగా అధ్వానంగా ఉన్న రోడ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను జగన్మోహన్ రెడ్డికి తెలియజేసేందుకు "గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది" అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం మేము మంచి చేశాం మంచిని చూసి ఓటు వేయండి అని ప్రజలను అడగటం హాస్యాస్పందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇం చార్జ్ ఎం ఆర్ కె మూర్తి, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, యార్లగడ్డ ప్రకాష్, పి మోహన్, సుబ్బయ్య, ముత్తయ్య, దాసరి పవన్ కళ్యాణ్, పోతం శెట్టి వెంకీ, గులకారం పవన్, దాసరి కోటయ్య, గుల కారం రాజేష్, లంకం శెట్టి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చిలు రోడ్డు నందు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో జరిగిన మాజీ సైనికుడు శ్రీనివాసరావు కుమారుని ప్రదీప్ వివాహ వేడుకల్లో బాపట్ల జిల్లా మాజీ సైనికులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీటీసీ సభ్యుడు, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, కోశాధికారి పువ్వాడ యల్లమంద సహామాజీసైని కులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంటు ఇంచార్జీ జె.డి. శీలం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజి బాబు నేతృత్వంలో ఆదివారం బాపట్ల పట్టణంలోని రైలు పేట నందు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు పటాన్ రాజేష్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పఠాన్ రాజేష్ మాట్లాడుతూ భారతదేశం లోనే తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ పనిచేశారన్నారు. మహిళల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేసిన తొలి మహిళ ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ఇంత పెద్ద దేశంలో ఓ మహిళ ఎలా పరిపాలిస్తుందో అని ప్రజలు సంకోచం లో ఉన్నప్పటికీ కూడా ఒక మహిళ అయి ఉండి భారతదేశాన్ని అభివృద్ధి విషయంలో అగ్రస్థానంలో నిలిపిన నాయకురాలు ఇందిరా గాంధీ అని తెలియజేశారు.నేటి మోడీ ప్రభుత్వంలో మహిళలపై ఎన్నో అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతూ ఉన్నాయి.ఆ రోజుల్లో ఇందిరాగాంధీ పరిపాలించే సమయంలో మహిళలంటే కన్న తల్లుల్ల భావించే సాంస్కృతిక పరిపాలన అందించిన ఇందిరా గాంధీ సేవలను మరువలేము అన్నారు. రాబోయే ఎన్నికలలో కచ్చితంగా భారతదేశానికి ప్రధానమ ంత్రి గా రాహుల్ గాంధీని కూర్చో బెట్టడం ఖాయం అని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తులు పరిపాలించిన ఈ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం నిజంగా ఎంతో ఆనందదా యకమని కచ్చి తంగా కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఏర్పడే విధంగా అడుగులు వేస్తామని పఠాన్ రాజేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ బక్కా రోశయ్య, దోనీ పూడి రవి, దండు రేణుక,తదితర కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన దంపతులు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ మత్స్యం దరవల్లి రాజ్యలక్ష్మి సామెత శ్రీ భావన్నారాయణ స్వామి వారి నూతన రథం నిర్మాణ పనులు ప్రారంభో త్సవం,నూతనంగా ఏర్పాటు చేసిన రథసాలలోకి స్వామివారి రథం జెసిబి తో పంపే కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు. అనంతరం బాపట్ల మండలం నాగేంద్రపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోలే రమ్మ తల్లి గుడి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి , రెడ్ క్రాస్ కార్య దర్శి నారాయణ బట్టు, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సింగయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు, వైఎస్ఆర్సిపి నాయకులు బుల్ రెడ్డి, తన్నీరు అంకమ్మరావు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమిటీ జనరల్ సెక్రటరీ పగడాల రంగ స్వామి సమన్వయకర్తలు మీటింగులు మాట్లాడుతూ గిద్దలూరు ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి రైతులకు ఎమ్మటే నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. రాబోవు రోజుల్లో ఐదు రాష్ట్ర ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీ విజయకేతన్ ఎగరేస్తుందని కేంద్రంలో అధికారం రాబోతుందని అన్నారు. రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి వైఎస్ఆర్ ప్రభుత్వం రైతులకు ఎమ్మటే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయ కర్తలు జానకి రంగనాయకులు, సింగం శెట్టి నాగరాజు, పిక్కిలి నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక విభాగము ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగము ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు ప్రారంభం ఐదు అంశాల పై అధ్యయనం పత్రికలు ఆవిష్కరణ రెండవ రోజు నేడు జరిగే సమీక్ష సమావేశం లో పాల్గొనాలని విజ్ఞప్తి జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం సౌజన్యంతో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అభ్యుదయ భావాల వేదిక ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు మొదటి రోజు ఆదివారం బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి లోని ఘంటసాల చైతన్య భవన్ లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సాంస్కృత విభాగం రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్త శాస్త్ర ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ పక్షోత్సవాలపై , ప్రజాస్వామ్యం ఎన్నికలు ఓటరు చైతన్యంపై చర్చా వేదికలు, ఊరూరా జన విజ్ఞానం, చెకుముకి సైన్స్ సంబరాలు తదితర అంశాలపై అధ్యయన పత్రికలను ఆవిష్కరించటం జరిగిందన్నారు. నేడు రెండో రోజైనా సోమవారం జరిగే సమీక్ష సమావేశంలో అందరు పాల్గొనాలని వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. మొదటి రోజు సమీక్ష సమావేశం లో జి రాజారావు, కే వినయ రాజు, దొంతిన శ్రీనివాస్ రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, పి మోహన్ రావు , నూరు బాషా శ్రీనివాస్ , ఎస్.కె సుభాని మణిబాబు, శివయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆటో బోల్తా - ఒకరు మృతి, ఇరువురికి గాయలు



దర్శి, మేజర్‌న్యూస్: ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందాగా ఇరువురికి గాయలైన సంఘటన మండలం ఆదివారం చోటు చేసుకుంది. ఎన్.ఎస్.పి కాలనికి చెందిన షేక్ బాషా (50), రియాజ్, సాదిక్ ఆటోలో దర్శి నుండి వీరయ పాలెం వైపు బయలుదేరి వెళ్లారు. చింతల పాలెం దాటాగానే ఆటో అదుపు తప్పి రోడ్డు మార్జిన్ లో తిరగ బడింది. దీనితో ముగ్గురుకి గాయలు అయ్యాయి. స్థానికులు 108కి సమాచారం ఇవ్వటం తో క్షత గాత్రులు ను సిబ్బంది నరేష్ బాబు, గౌస్ బాషా హాస్పిటల్‌కు తరలిస్తుండగా బాషా మృతి చెందాడు. ఇరువురుకి స్వల్ప గాయలుకాగా వారిని ప్రభుత్వ హాస్పిటల్ చేర్పించారు.

# అభివృద్ధి బాటలో నడపగలిగే వ్యక్తి చంద్రబాబు నాయుడు మాత్రమే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి బాటలో నడపగలిగే సామర్థ్యం ఒక్క చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉందని భట్టిప్రోలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కరుణ శ్రీనివాసరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గం,ప్రతి ఊరు,ప్రతి బూత్ నందు జరుగుతున్న బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం 219వ బూత్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టివేస్తూ లేనిపోని ఆర్భాటాలకు తావిస్తుందన్నారు. సామాజిక సాధికార యాత్ర పేరిట కోట్ల కొలది ప్రజాదనాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీటన్నిటిని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపాలంటే చంద్రబాబు సరైన నాయకుడని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు గొట్టుముక్కల లెనిన్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యర్రంశెట్టి రవీంద్ర,వై పార్థసారథి, ఎర్రంశెట్టి శంకర్ పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుని వితణ

### రూ 2.5 లక్షలతో దహన వాటిక నిర్మాణం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని అద్దేపల్లి గ్రామంలో ని హిందూ మహా ప్రస్థానం కు అవసరమైన దహన వాటిక నిర్మాణానికి విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు పూనుకున్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ2.50 లక్షల వ్యయంతో మహాప్రస్థానంకు అవసరమైన దహన వాటిక నిర్మాణానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.దహన వాటిక లేకపోవడంతో వర్షాకాలంలో పలువురు అనేక ఇబ్బందులు గురయ్యారన్నారు.ఇది గమనించి గ్రామస్తుల సూచనల మేర ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మద్దుల వెంకటేశ్వరరావు, మద్దుల సాంబశివరావు,శనగపల్లి శ్రీనివాసరావు,కాలేపల్లి శ్రీనివాసరావు,కొన్ని పాటి వెంకటేశ్వరరావు,కుందేటి సుబ్బారావు,అద్దేపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారెక్కడ జగన్‌రెడ్డి..?

**(మొదటి పేజీ తరువాయి)**
పడుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు మొద్దు నిద్ర పోతుందని, అధికారం లోకి వచ్చి నాలుగు సంవత్సరాల ఏడు నెలలు దాటినా గ్రామాల్లో, నియోజకవర్గాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయిన చేశారా అని ప్రశ్నించారు.

ప్రజా సంక్షేమం చేస్తామని గద్దెనెక్కి మాట తప్పిన జగన్ రెడ్డికి రోడ్డు పై గుంతలు పూడ్చలేని వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, ప్రజల సొమ్ముతో గాలిలో స్వైర విహారం చేసే జగన్ రెడ్డికి, రోడ్డుపై ప్రయాణం చేస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చేయకుండా ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతారని, వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజల మద్దతుతో రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస రెడ్డి, బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, టీడీపీ కాపు నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, ఉలాపు బాలచెన్నయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, బొజ్జా రంగనాథ్, మోడీగారి కృష్ణ, పార్లమెంట్ నాయకులు గోపారపు గోపాల్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, బోయిలపల్లి కిషోర్, షేక్ మదార్‌వలి, సుండీ వెంకట రమణ, సర్పంచులు కర్నాటి రామసుబ్బారెడ్డి, పందనబోయిన భూపాల్ యాదవ్, మాజీ సర్పంచులు చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, కడియం శేషగిరి, బీసీ నాయకులు పందిళ్ళపల్లి శ్రీనివాసులు, వేముల పాటి చంటి, గిద్దలూరు మధు, కంచర్ల కిరణ్, పిడతల రవి, ఈశ్వరయ్య, ప్రసాద్, గోపాల్, రంగ నాయకులు, గోడి ఓబుల్ రెడ్డి, గంటా కృష్ణారెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, అర్ధవీడు మండల అధ్యక్షుడు కలగొట్ల అల్లురయ్య, రాచర్ల మండల అధ్యక్షుడు అలిశెట్టి వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండల అధ్యక్షుడు అండ్రాజుల రాజశేఖర్, బేస్తవారిపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సూదన్ రెడ్డి, సిద్దం వెంకటేశ్వర్లు, పెద్ది రామచంద్రుడు, తుమ్మలపల్లి లోకేష్, ఉలాపు లింగమయ్య, కువ్వారపు దేవరాజ్, పగడాల రామప్రసాద్, వడగరాజు తిమ్మరావు, పగడాల ప్రసాద్, తోటకూరి కొండయ్య, టీడీపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

**బాబుష్యూరిటీ కార్యక్రమంలో భారీఎత్తున పాల్గొన్న మహిళలు**

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న పాపారావు, పిచ్చయ్య**



కురిచేడు,మేజర్‌న్యూస్: బాబుతోనే భవిష్యత్కు గ్యారంటీ కార్యక్రమం ఆదివారం కురిచేడు మండలం ఆవులమంద పంచాయతీ కొత్తూరు గ్రామంలో మండల పార్టీ అధ్య క్షులు పిడితల నెమిలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశంపార్టీ, జనసేన



నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా దర్శి మాజీ శాసనసభ్యులు నారపు సెట్టి పాపారావు హాజ రయ్యారు. పాపారావు మాట్లాడుతూ జగన్ పాలన రాక్షస పాలన అని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నార న్నారు. నిత్యవసరాల రేట్లు పెరిగి రోజూ ముద్ద అన్నం నోట్లోకి పోవడా నికి కూడా పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే పాలన మరి కొన్నాళ్ళు కొనసాగితే రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయమ న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో పేద బడుగు బలహీన వర్గాలను



ముఖ్య అతిధి దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపు సెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ నాలుగేళ్ళ కాలంలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్ళీ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగు బడుతుందని అన్నారు. ప్రజలంతా ఐకమత్యంగా

న్యానం చేస్తే నేడు వారు ఎక్కడ ఉన్నారో వారికి ఏ పథకాలు అందుతున్నాయో కూడా తెలియని పరిస్థితి దాపురిం చిందన్నారు. మరలా చంద్రబాబు ను ముఖ్యమం త్రిగా గెలిపించుకొనకపోతే రాష్ట్రం పరిస్థితి దివాళా తీసిన వ్యాపారస్తునిగా మారు తుందన్నారు. మరో

ఉండి మరలా తెలుగుదేశం పార్టీ గెలిచేలా నడుం బిగించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జనసేన కార్యకర్తలు ఐకమ త్యంగా పనిచేస్తే వైసీపీ ఓడిపోవడం ఖాయమన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. మండల జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ దఫా తామంతా టిడిపి తోనే అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, మొఘల్ మస్తాన్ వలి, గురునాథం, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, గడ్డం బాలయ్యా, కోటి లింగయ్య, దాసరి ఏడకొండలు, మస్తాన్‌వలి, ఇస్మాల్, మోషే, గొట్టిపాటి రామయ్య, గొట్టిపాటి అజయ్ కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు, కొరిచేడు మండల నాయకులు, తెలుగు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మేయర్‌గా గంగాడ సుజాత అనర్హురాలు

**(మొదటి పేజీ తరువాయి)**
గత కొంత కాలంగా ఒంగోలు పరిసర ప్రాంతాలలో భూ కబ్జాలు, బెదిరింపులు, మోసాలు, నకిలీ స్టాంపులు తయారు చేసి అమాయక ప్రజల సొమ్మును దారుణంగా దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకో కొత్త కుంభకోణం వెలుగుచూస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఎంతటి వారినైనా అరెస్ట్ చేయాలని మాటలకే పరిమితమైయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కేసులో అనకొండలను వదిలేసి, చిన్నా చిత వారిని అరెస్టు చేయడం దారుణం అన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులే వారి అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. నగర మేయర్ మండువారిపాలెం భూముల విషయంలో వ్యవహరించిన తీరు బాధాకరం అన్నారు. సర్వే నంబర్ 494లో మండవవారిపాలెంలో14 ఎకరాల భూమిని ఆమె భర్త, వేరొక వ్యక్తి మీద జీపిఏ చేయించుకున్నరంటే దీని వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. అమె ప్రజా ప్రతినిధిగా అనార్హురాలని, దీని పైన స్థానిక ఎమ్మెల్యే తప్పనిసరిగా సమాధానం చెప్పి ఏమి చర్యలు తీసుకుంటా రో ప్రజలకు తెలియ చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో జరిగిన మొత్తం కుంభకోణంపైన రేపు ఒంగోలులో జరుగు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ద్వారా కేంద్ర నాయకత్వానికి తెలిపి దాదాపు 300కోట్ల కుంభకోణానికి పాల్పడిన ఈ ప్రభుత్వంపైన సీబీఐ దర్యాప్తు కోరుతూ అజెండాలో చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐజ సీతారామయ్య, కె. రవి యాదవ్, కాటా రాధాకృష్ణ మూర్తి, పి. తిరుమల కటారి సుధాకర్ యాదవ్, వై. సీరీస్, పెట్లూరి ప్రసాదరావు, పి. మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర తీర ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు



బాపట్ల మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బాపట్ల జిల్లాలో సూర్యలంక, వాడరేవు, రామా పురం, ఇతర బీచ్ లకు విచ్చేసి పుణ్య స్థానాలు ఆచరిస్తారని దానికి అనుగుణంగా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారుల ను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు నవంబర్ 19న ఆదివారం జిల్లా పోలీస్ అధికారులు సముద్రం తీరం వెంబడ పట్టిష్ట మైన భద్రతా చర్యలు తీసుకున్నారు. సముద్రంలో నిర్దిష్ట లోతును సూచిస్తూ ఆ పరిధి దాటి ఎవరు లోపలికి వెళ్లకుండా కర్రల ఏర్పాటుచేసి అందరికీ కనిపించే విధంగా వాటికి ఎరుపు రంగు జెండాలు ఏర్పాటు చేశారు. యాత్రికుల రక్షణ కొరకు గజ ఈతగాళ్ళను నియమించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి అనువైన ప్రదేశా లను సిద్ధం చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ మరియు ఇతర సముద్ర తీర ప్రదేశాలలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలను పాటిస్తూ క్షేమంగా సముద్ర స్నానాలను ఆచరించాలని భక్తులకు సూచించారు. పోలీస్ శాఖ నిబంధనలను పాటించకపోయినా, భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# పేదలందరికీ ఇళ్ల నిర్మాణమే నా లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**
హామీ ఇచ్చారు. బండ కాలనీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. గిరిజన జనం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతే మళ్ళీ రెండోసారి ఓటు అడుగుతానని ఆయన సభలో పేర్కొన్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పకు తప్పదన్నారు. కల్తీ మద్యాన్ని మానేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పేదల బలహీనతతో జగన్మోహన్ రెడ్డి వ్యాపారం సాగిస్తున్నాడని మండిపడ్డారు. మద్యంతో వ్యాపారం చేసే ప్రభుత్వం ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఉందన్నారు. బండ కాలనీలో సమగ్ర అభి వృద్ధి కోసం డ్రైయిన్లు రోడ్లు నిర్మాణం చేపడతానన్నారు.

**అడుగడుగున జననీరాజనం...**
బండ కాలనీలో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు ఎమ్మెల్యే ఏలూరికి పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు





తెలుసుకుంటూ ఎమ్మెల్యే ఏలూరి ముందుకు సాగారు. ప్రజల ఇబ్బందులను, సిపి పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్కు, మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, మాజీ సర్పంచ్ బోడావుల శ్యామ్ సుందర్, కాలేరు రామకృష్ణ, వడ్లమూడి సాంబయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు, పాలపర్తి కోటేశ్వరరావు, బెల్లం సాంబయ్య, పసుపులేటి అంకమ్మ, చిన్న పిచ్చయ్య, ఎస్టీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం




దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ క్యేపు వెంకట కృష్ణారెడ్డి బహుమతులను అందచేశారు. మొదటి బహుమతి ఆర్.హనిలా, ద్వితీయ బహుమతి వి.వి.సుబ్బారెడ్డి, మూడో బహుమతి ఎస్.లక్ష్మణ్ గురుతేజ అందుకున్నారు. కార్యక్రమానికి ముందుగా వరల్డ్ కప్‌లో ఇండియా గెలవాలని కురిచేడు రోడ్డులో గల ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.జి.జి డైరెక్టర్ రమణ రెడ్డి, బాలరాజు, ప్రతాప్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం కోసం పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షేమంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ అనుబంధ సంఘం టిఎన్ఎస్‌వి జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో గుండె సమస్య ఉత్పన్నం అయింది అని ఇచ్చిన నివేదిక నేపథ్యంలో త్వరగా ఆరోగ్యం నుంచి కోలుకోవాలని ఆదివారం సిఎస్ పురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో వెలిసిన ఉన్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో పోకా నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజన్ కలిగిన నేత చంద్రబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పూజలు అనంతరం దేవస్థాన నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని మహిళా దినోత్సవంను పురాష్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంధాలయం వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దర్శిలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి గ్రంధ పాలకురాలు విజయ కుమారి, మహిళా పోలీస్ మాధవి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. స్కూల్ విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ కాలేషా వలి, సిహెచ్ సంగీత, పి.పార్వతి, పి.వరలక్ష్మి, జి.రామారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఆరు మండలాల అధ్యక్షులుకి, మండల ఇన్చార్జిలకి మనవి ఈ నెల 20వ తేదీన ఒంగోలులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ నందు జరుగు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జాతీ య నాయకులు, మంత్రులు, ఆంధ్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ సమావేశానికి వస్తున్న సంద ర్భంగా ఆయా మండల ఇన్చార్జులు ఆయా మండల అధ్యక్షులుకి ఫోన్ చేసి సమన్వయం చేసుకొని 20 తేదీన ఉదయం 8 గంటలకు రావలసినదిగా మార్కాపురం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్

- రెండు పూరిళ్ళు, 5 ఎకరాల గడ్డివాము దగ్ధం
- సుమారు రూ.5 లక్షలు ఆస్తి నష్టం





నగరం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెదపల్లి-గొల్లపాలెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిళ్ళు, 5 ఎకరాల గడ్డివాము పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన మోర్ల బాలసుందరరావు, మోర్ల నాగరాజులకు చెందిన పూరిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ముందుగా బాలసుందరరావు ఇంట్లోని విద్యుత్‌వైర్లు నుంచి నిప్పురవ్వలులేచి మంటలు వ్యాపించాయని గ్రామస్తులు తెలిపారు. అనంతరం ప్రక్కనేవున్న మోర్ల నాగరాజుకు చెందిన పూరిల్లు, ఏమినేని రామారావుకు చెందిన ఐదు ఎకరాల గడ్డివాము పూర్తిగా దగ్ధమయ్యా యి. బాలసుందరరావు ఇంట్లో బీరువాలో దాచుకున్న రూ.70 వేల నగదు, ఇద్ద రు పిల్లల విద్యార్హతల సర్టిఫికెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రేపల్లె అగ్నిమా పక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఇళ్ళలోని అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో బాలసుం దరరావు, నాగరాజుల కుటుంబీకులు మిగిలారు. వీటి విలువ సుమారు ఐదు లక్షల రూపాయిలుంటుందని బాధితులు తెలిపారు. విఆర్ఓ వి. కృష్ణమూర్తి రిపోర్టు మేరకు యుద్ధప్రాతిపదికపై బాధితులకు బియ్యం అందజేశారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆలోచనతో జనసేన టిడిపి ఉమ్మడి కార్యచరణలో భాగంగా గుంతల ఆంధ్ర ప్రదేశ్కు దారేదనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ అన్నారు. పట్టణంలోని ఇసుకపల్లిలో నిజాంపట్నం రోడ్డుపై గుంతల వద్ద టిడిపి జనసేన నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలు గున్నర సంవత్సరాల కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రహదారులు గుంతలమయం కావడం చేత రోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతఎంతోమంది ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. గుంతల రోడ్లను బాగు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారం చేపట్టిన నాటినుండి వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని మరచి ప్రతిపక్షాలను అణచివేసేందుకు, అక్రమాకేసులు పెట్టించటమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి అధికారం వచ్చాక మధ్యాంధ్రప్రదేశగా మార్చారని అన్నారు. రహదారులపై ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను ఎప్పటికి బాగుచేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోతే టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జీపీ రామారావు, ఇరుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేస్తున్న బి.జె.పి



దర్శి, మేజర్‌న్యూస్: బి.జె. పి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100రోజులలోనే వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పి 10సంవత్సరాలు అయిన నేటికీ కూడ వర్గీకరణ చేయకుండా మాదిగలకు బి.జె.పి ప్రభుత్వం, నాయకులు మోసం చేశారని యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ అన్నారు. స్థానిక ఎ.పి.టి.ఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గం యం.ఆర్.పి.ఎస్ సమావేశం ఆదివారం జరిగింది. దర్శి నియోజకవర్గ ఇంచార్జ్‌గా గంధం యిర్మియా మాదిగను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ అనపర్తి అధామ్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోటి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో హక్కుల సాధనలో అనేక మంది మాదిగలు, మాదిగ యువకులు అసువులు బాసారని కానీ నేటికీ కూడా వర్గీకరణ చట్ట బద్దత కల్పించలేదనీ మాదిగలు అభివృద్ధికి దూరమయ్యారని అన్నారు. తెలంగాణ ఎన్నికల సమ యంలో తిరిగి బిజెపి ప్రభుత్వం వర్గీకరణ అంశాన్ని తెరపైకి తేవడం అంటే బిజెపి పార్టీ మాదిగల ఓట్ల కోసమేనని మరోసారి మాదిగలను బిజెపి పార్టీ మోసం చేసే విధంగా ఉందని, బిజెపి ప్రభుత్వానికి వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి జె.విలాస్ రావు మాదిగ, మండల ఎంఆర్పిఎస్ నాయకులు రావినూతల కోర్నేలు మాదిగ, కె.రమేష్ మాదిగ, బెన్నీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కుల భేదాలు లేని హిందూ సమాజం నిర్మాణం కావాలి

**ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి**



కర్లపాలెం ,మేజర్ న్యూస్.కులమత భేదాలు లేని సమాజ నిర్మాణం జరగాలని శ్రీ గిరి విద్యా పీఠం తెనాలి పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి అన్నారు.సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనాలలో భాగంగా కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో హిందూ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి భక్తులకు అనుగ్రహ బాషణ చేశారు. మాట్లాడుతూ సృష్టి ప్రారంభం నుంచి సనాతన ధర్మం వర్ధిల్లిందని అలాంటి సనాతన ధర్మాన్ని మనందరం ఆచరిస్తూ ఆచరింపజేస్తూ రక్షించాల్సిన అవసరం మనందరి పైన ఉందని గుర్తు చేశారు. పరమాత్ముని దృష్టిలో అందరూ సమానమని ఆ పరమాత్ముని చేరటానికి ముక్తిని పొందటానికి భగవన్నామమే శరణ్యమని అందరూ భగవంతుని శరణాగతి పొందాలని , హిందూ ధర్మంలోని సంస్కృతి సాంప్రదాయాలను మన భావితరాలలో నిలబడాలంటే మన పిల్లలకు మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని తెలియచెప్పి ఆచరించేటట్లు చేయాలన్నారు. తొలుత కర్లపాలెం ప్రధాన వీధులలో ఘనంగా శోభాయాత్ర జరిగింది. హిందూ సమ్మేళనాలకు భజనసంఘాలు, పారాయణ సంఘాలు గుడి కమిటీ సభ్యులు పాల్గొని భజనలు చేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వేముల సుబ్బారావు , జిల్లా సహా కన్వీనర్ బండారు జ్వాల నరసిం హం , రాయపూడి అంకమ్మ చౌదరి చల్లా సత్యనారాయణ ,జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు నందిపాటి శివనాగమల్లేశ్వరరావు ఉప్పే నరసింహారావు ,పానుగంటి సురేష్ బాబు , ఆరే వెంకటేశ్వర్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి గ్రామ కమిటీ సభ్యులు భజన భక్త బృందాల వారు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలకు గుదిబండగా జగన్ ప్రభుత్వం



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ప్రజలు పై వివిధ రకాల పన్నులను బలవంతంగా మోపి గుదిబండగా మారిందని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం పట్టణంలోని 12వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ జగన్ పాలనకు ఇక కాలం చెల్లిందని అన్నారు. ఎక్కడ చూసిన అవినీతి మాయమేనని అన్నారు. రాష్ట్రం మరో 20ఏళ్ళ వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇక రోడ్లు పరిస్థితి చెప్పన్నక్కరలేదని ఎక్కడ తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని, కనీసం గుంతలు పుడ్చే పరిస్థితి కూడా లేదన్నా రు. ప్రాంతాలు, కులాలు వారీగా చిచ్చు పెట్టడం జగన్ కే సాధ్యం అన్నా రు. దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు యా దగిరి వాసు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తలారి కోటయ్య నక్క రంగా, కనకం సైదా, రాష్ట్ర మహిళా కార్యదర్శి శోభారాణి, బేల శ్రీను, చౌడయ్య, జూపల్లి కోటేశ్వరరావు, మహమ్మద్, సతీష్, జనసేన నాయకుడు పోతంశెట్టి హరికృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాలికలకు ముగ్గుల పోటీలు



కర్లపాలెం ,మేజర్‌న్యూస్. కర్లపాలెం శాఖా గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు ఈ సంద ర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు , లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించటం జరిగిందని అని గ్రంథాలయ అధికారిని టీపీ రమణమ్మ తెలియజేశారు.

# కృష్ణా జలాల పునః పంపిణీ గెజిట్ ను ఉపసంహరించుకోవాలి



భట్టిప్రోలు మేజర్ న్యూస్: కృష్ణా జలాల పునః పంపిణీలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టు ముక్కల బాలాజీ, వేమూరు నియోజ కవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాస రావులు డిమాండ్ చేశారు . రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20,21 తేదీల్లో సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 30 గంటల పాటు నిరసన దీక్షను విజయవంత చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టీఎంసీల నీటిని కేటాయి ంచగా విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్కు 512 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించినట్లు అని చెప్పారు మిగులు జలాల వాడకంపై సుప్రీంకో ర్టులో వివాదం నడుస్తున్న ందున నడు స్తుండగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా నీటి వివాదాన్ని మరింత జటిలం చేసింది అన్నారు. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన సమయంలో ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నప్పటికీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ కు అన్యా యం జరిగినా పెదవి విప్పక పోవటం విచారకరమన్నారు. కృష్ణాజ లాల పంపిణీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో జరుగుతున్న 30 గంటల నిరసన దీక్షల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చే యాలని బాలాజీ, శ్రీనివాసరావులు కోరారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీని వాసరావు లు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం



మార్కాపురం, మేజర్న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయం మార్కాపురం నందు ఆదివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహిళల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్యులు కె.విజయలక్ష్మి, కుమారి వై.శిరీష, సచివాలయం మహిళా పోలీస్, ఉపాధ్యాయులు ఓ.రవి శేఖర్ రెడ్డి, పాల్గొనినారు విజయలక్ష్మి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి వివరించారు. శిరీష దిశ చట్టం గురించి వివరించడం జరిగినది. రవిశేఖర్ రెడ్డి గ్రంథాలయం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సజీవ రాజు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి వివరించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటంకు పూలమాలవేసి నివా ళులర్పించారు. తరువాత విద్యార్థినీలకు స్వాతం త్రోద్యమంలో మహిళల పాత్ర గురించి వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంకు 32 మంది విద్యార్థినీలు పాల్గొనడం జరిగినది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముత్తుముల, బెల్లంకొండ



గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలోని సి.వి.ఎన్ కళ్యా ణ మండపంలో కర్రేవుల రామచంద్రారెడ్డి కుమారుడు చి.అరుణ్ కుమార్ రెడ్డి వివాహ కార్యక్రమంలో గిద్దలూ రు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి యజే శారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి థియేటర్లో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ తిలకిస్తున్న అభిమానులు



యర్రగొండపాలెం, మేజర్న్యూస్: క్రికెట్ అభిమానుల కోసం తన నియోజకవర్గంలోని గాయత్రి థియేటర్లో మ్యాచ్ తిలకించేలా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఏర్పాటు చేశారు. యర్రగొండపాలెంలోని గాయత్రి థియేటర్లో మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఫైనల్ క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు పెద్ద ఎత్తున థియేటర్ వద్దకు చేరుకున్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలసి చూసినమంత్రి సురేష్ క్రికెట్ మ్యాచ్ వీక్షించారు.

## బ్యాంక్ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్న్యూస్: నగరంలోని లాజిక్ అకాడ మిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూనియర్ అసోసి యేట్ పోసుటలు, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో జిడి, సిఆర్పిఎఫ్ విభాగాల్లో 80వేలకు పైగా కానిస్టేబుల్ పోస్టులకు భర్తీకి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. నిరుద్యోగ యువత, ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద విద్యార్థినీ విద్యార్థులకు 90 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు లాజిక్ అకాడమి డైరెక్టర్ పి.విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యా ర్థులు ఈనెల 23వ తేది లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 72070127 58ను సంప్రదించాలన్నారు.

## భక్తులతో పోటెత్తిన 1116 శివలింగాల దేవాలయం



టంగుటూరు, మేజర్న్యూస్: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో స్వయంభు వెలసిన 1116 శివలింగాల దేవాలయంలో ఆదివారం కోటి సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తిపోయింది. కృతిక మాసమైన కార్తీకములో శ్రావణ నక్షత్రం పురస్కరించుకుని కోటు సోమవారం సందర్భంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో1116 శివలింగాల దేవాలయంను సందర్శించి భక్తిశ్రద్ధలతో 1116 శివ లింగాలను తాకి భక్తితో పరవశించి పోయారు. శివోహం, శివోహం అంటూ శివనామస్మరణంతో 1116 దేవాలయం మార్మోగింది. భక్తులు ఉపవాసం ఉండి శ్రీ పంచముఖేశ్వర స్వామికి, దీపార్చన, సహస్ర లింగార్చన, అభిషేకాలు చేసి అనంతరం పంచముఖేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీ పంచ ముఖేశ్వర స్వామిని ప్రార్థిస్తూ, తమ కుటుంబాలను చల్లగా చూడాలని, అష్టైశ్వర్యములు కల్పించాలని దీర్ఘసుమం గళీలుగా వర్ధిల్లాలని తమకు ఇష్ట దైవమైన శివునిని ప్రార్థిం చారు. అనంతరం ఆలయ నిర్మాణ రూపకర్త గురు మాత పాదర్తి వెంకట శేషమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించారు. కోటి సోమవారం సందర్భ ంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు వీరబ్రహ్మం తెలిపారు.

## ఉచిత దంత పరీక్షలు నిర్వహించిన డాక్టర్ సృజన



బాపట్ల టౌన్, మేజర్న్యూస్:బాపట్ల పట్టణం జగన్నాధపురం హెూప్ హాస్టల్ నందు కేర్ డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ నందు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ డెంటల్ వైద్యులు డాక్టర్ సృజన, ప్రముఖ ఫిజియోథెరపీ సందీప్, హెూప్ హాస్టల్ అధినేత బ్యులా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



టంగుటూరు, మేజర్న్యూస్: మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వ ఉపాధ్యాయు లు ఎస్.వెంకట స్వామి పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం జరిగిన 56వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలు సందర్భంగా జరిగిన కార్యక్రమ ంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో పురుషుల తోటు మహిళలు అన్ని రంగాలలో ముందు కు సాగిపోతున్నట్లు తెలిపారు. దిశా చట్టం గురిం చి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్ర ˆమంలో పాల్గొన్న ఎంజెపి బిసి సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల గ్రంథాలయ నిర్వహకులు సిహెచ్ రాకేష్ పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్స వాల ను ఘనంగా నిర్వహిస్తున్న వర్ధన్ రాజులు అభినం దించారు. తొలుత మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాం ధీ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ంలో గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజ్, జాన్ బాబు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



యర్రగొండపాలెం, మేజర్న్యూస్: భారతదేశపు మొట్టమొ దటి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ భారతరత్న ఇందిరా గాంధీ 106వ జయంతి సందర్భంగా ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారు 16 సంవత్సరాలు ప్రధానమంత్రిగా, ఏడు సంవత్సరాలు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారని,ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్ విజయం సాదించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలిపారు. ఆమె కుటుంభం దేశంకోసం బలిదానాలు చేశారని, ఆమె చేసిన తదితర అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో ఇందిరమ్మ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, వై లక్ష్మయ్య, యం.లక్ష్మయ్య, దానియేలు, హనుమానాయక్, రామయోగయ్య, పెద్దబాబు, చెన్నకేశవులు, అచ్యుతరావు, గుంటి అచ్చయ్య, గాలెయ్య, చిట్టిబాబు, చంటయ్య, దాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే భవిష్యత్తు గ్యారెంటీ



భట్టిప్రోలు మేజర్ న్యూస్ : మండలం లోని చదలవాడ గ్రామంలో తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీల నేతృత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు,ఇంటింటికి తిరిగి జనసేన-తెలుగుదేశం పార్టీల మేని ఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరి స్తూ కరపత్రాలు పంపిణీ చేశారు,వైసిపి ప్రభుత్వం అరాచకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజ కవర్గ సమన్వయకర్త ఊస రాజేష్,దాది సీతారామయ్య,టిడిపి గ్రామ పార్టీ అధ్య క్షులు బొల్లిముంత కోటేశ్వరరావు, అమరే ంద్ర,నాదెళ్ల వెంకటేశ్వర,కొర్రపాటి శ్రీనివా సరావు,పర్చూరు రమేష్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో రంగవల్లుల పోటీ



భట్టిప్రోలు, మేజర్న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భట్టిప్రోలు శాఖా గ్రంథాలయంలో జరు గుతున్న కార్యక్రమాల్లో భాగంగా 6వ రోజు రంగవల్లుల పోటీ నిర్వహించారు. ఈ రంగవల్లుల పోటీలో మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన 35 మం దికి పైగా మహిళలు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు న్యా యానిర్ణేతగా మెడతాటి భవాని వ్యవహ రించారు. అనంతరం కార్యక్రమాలకు విచ్చేసిన సచివాలయ పోలీస్ తిరుమల మాట్లాడుతూ విద్యార్థినిలు మహిళలకు దిశ యాప్ గురించి దాని పనితీరు గురి ంచి వివరించి దిశయాప్ ను సద్వి నియో గపరచుకోవాలని తెలియజేశారు. ఈ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఎ.వెన్నె ల ఎ.హాసినిప్రియ కె.మహాలక్ష్మిలు సీని యర్స్ విభాగంలో అల్లం జాహ్నవి, నందం సేవిక, కరింశెట్టి హేమ నాగమ ణి, బుర్లే ప్రవల్లిక లు గెలు పొందారు.

# అర్భటం తప్ప.. అభివృద్ధి లేదు...

ముండ్లమూరు, మేజర్ న్యూస్: ప్రజలు సొమ్ముతో ప్రచార అర్భటాలు చేయడం తప్ప రాష్ట్రం లో జగన్ రెడ్డి చేసిన అభివృద్ధి లేదని మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు అన్నారు. గుంతలు ఆంధ్రప్రదేశ్ కి దారేది కార్యక్రమం ను టిడిపి జనసేన నాయకులు ఆదివారం భట్ల పల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎక్సటర్నల్ ఏయిడెడ్ ప్రాజెక్ట్ కింద కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లు వేశారని అన్నారు. వైకాపా ప్రభుత్వానికి ప్రతి పక్ష నాయకులు పై కేసులు పెట్టడం లో చూపే శ్రద్ధలో ఒక్క శాతం అభివృద్ధి చూపిస్తే బాగుండేదాని అన్నారు. రాష్ట్రం లో డైవర్ట్ రాజకీయ లు చేసి ప్రజలు ను మభ్య పెట్టాలని జగన్ చూస్తున్నారని, సైకో జగన్ ప్రజలు నమ్మే పరిస్థితలో లేరన్నారు.ప్రజలకు



కనీస అవసరాలు తీర్చడంలేదని, కనీసం రాకపోకలకి గుంతలు లేని అనువైన రోడ్లను కూడా నియోజకవర్గంలో వేయలేని మీ పరిపాలన ఏమి పరిపాలన అని శ్రీ కూరపాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల కష్టాలు తీర్చలేని వైసీపి పార్టీ కి ఇంక అధికారంలో కొనసాగే అర్హత లేదని, వచ్చే ఎన్నికలలో దానిని సాగనంపి జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో సుపరిపాలన తీసుకు రావాలని శ్రీ తోట రామారావు కోరారు. ఈ కార్యక్రమం లో శంకరా పురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి, మారెళ్ల యంపిటిసి పాలపర్తి సుబ్బారావు, మాజీ సర్పంచ్ లు బద్రి గోపాల్ రెడ్డి, మానం నరసింహారావు, చావా బ్రాహ్మయ్య, కిలారి ఆంజనేయులు, నందగోపాల్, జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు పి. చిరంజీవి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కోర్టు ఏర్పాటుకు స్థల పరిశీలన

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా కోర్టును ఏర్పాటు చేసేందుకు ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి కే.మన్మధరావు పట్టణంలోని పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. నూతన భవనం నిర్మించేంత వరకు తాత్కాలికంగా కోర్టును నిర్వహించేందుకు పట్టణంలోని ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వ స్థలాల విషయమై స్థానిక తహసిల్దార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కందుకూరు కోర్టు జడ్జి విజయ్ బాబు, న్యాయవాదులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, బక్కమంతుల వెంకటేశ్వర్లు, రాయి రమేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - సమాజ సేవకురాళ్లుకు ఘన సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఆదివారం నాడు మహిళాభ్యుదయ సమితి, న.ర.సం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళాభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ళ అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో న.ర.సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి సభాధ్యక్షత వహించారు. బీరం అరుణ సభాహ్వానం పలికి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి



అరుణ మాట్లాడుతూ మహిళలకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శ మహిళ, ఉక్కు మహిళగా ఖ్యాతి గాంచిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పుట్టిన రోజుననగరంలో ప్రముఖ మహిళలను సత్కరించటం తమకు ఆనంద దాయకమని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మహిళా న్యాయవాది, సమాజసేవకురాలు అయిన దేవకుమారి, ప్రముఖ గాయని, ఉపాధ్యాయిని మున్నంగి ఫౌండేషన్ ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న మున్నంగి రాజకుమారిలను ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథాలయ పాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి, లైబ్రేరియన్ శ్రీమతి సంపూర్ణ,నరసం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, కే. శాంతి లత అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు, నాళం నరసమ్మ, ధర్నాశి చిరంజీవి, మా మూర్తి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు. పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహబూబ్ బాషాలను తమ సంస్థ తరపున విద్యార్థులకు బిస్కెట్లు పళ్ళు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భైరవకోన, నారాయణస్వామిని దర్శించుకున్న రాష్ట్ర విజిలెన్స్ అడిషనల్ డైరెక్టర్ రమణమూర్తి దంపతులు

### - పూర్ణకుంభంలో స్వాగతం పలికిన అర్చకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానాలలో ఆదివారం రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) యల్.వి. రమణమూర్తి దంప తులు, పంచాయితీ రాజ్ అధికా రులు పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానం లలో అడిషనల్ డైరెక్టర్ రమణ మూర్తి దంపతులకు నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఇఓ రమణారెడ్డి, భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమ ణారెడ్డి అధ్వర్యంలో అర్చకులు మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భైరవకోనలో అధికారులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ రమణమూర్తి దంపతులకు ఇతర అధికారులను దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బసివి చంద్రశేఖర్ అధ్వర్యంలో అర్చకులు స్వామిఅమ్మవార్ల పట్టువస్త్రాలు పూలమాలలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని పూజలుచేశారు. అనంతరం దేవస్థానం ఇఓ రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో అర్చకులు స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భైరవకోన నారాయణస్వామి దేవస్థానంల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ యల్.వి.రమణమూర్తి దంపతులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిఇఇ శివశంకర్, ఎఇ చిరంజీవి, మండల పిఆర్ ఎఇ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా కోటి సోమవారం

దర్శి, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో వచ్చే ఆరుద్యేనా విశేషమైన పుణ్య ఫలని అందించే రోజు కోటి సోమవారం. శివ కేశవులు ఇద్దరికీ అత్యంత ప్రీతి కరమైన రోజు కోటి సోమవారం అని భక్తులు నమ్మకం అందులో భాగంగా భక్తులు వేకువ జామున లేచి చన్నీటి తో స్నానమాచారించి పూజలు నిర్వహించారు. శివాలయం లో మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. అర్చన, అభిషేకం లు స్వామి వారికి నిర్వహించి ఉపవాస దీక్షలు చేశారు. శివాలయం ల వద్ద భక్తుల తాకిడి గా ఉన్నది.



## షటిల్ బ్యాట్ మెంట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ఇండోర్ స్టేడియం నందు 18వ తేదీ రాత్రి జరిగిన షటిల్ బ్యాట్ మెంట్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, చీరాల, దర్శి, ఒంగోలు, పొదిలి, కనిగిరి,



మేదరమెట్ల తో పాటు చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నుంచి మొత్తం 70 టీములు పాల్గొన్నాయి.మొదటి బహుమతిని చిలకలూరిపేటకు చెందిన జితేంద్ర, భరత్ లు గెలుచుకోగా చదలవాడ మోహనరావు శ్రీధర కుమారి ల జ్ఞాపకార్థం డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు చేతుల మీదగా 10000 రూపాయల నగదు బహుమతితో పాటు షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతి ని నరసరావుపేటకు చెందిన ఖాదర్ భాషా, అన్సారి గెలుచుకోగా 7000 రూపాయల నగదు రంగిశెట్టి పిచ్చయ్య మస్తానమ్మల జ్ఞాపకార్థం రంగశెట్టి సాంబశివరావు (లహరి), తృతీయ బహుమతి ని పసుపుగల్లు కు చెందిన బాలు, సురేష్ గెలుపొందగా వారికి 5 వేల రూపాయలను చక్కా రామ సీతమ్మ జ్ఞాపకార్థం చెక్కా సుబ్బారావు, చతుర్ద బహుమతి ని ఒంగోలుకు చెందిన దుర్గారావు, శ్రీకాంత్ గెలుపొందగా 4000 రూపాయల నగదును మోతుకూరి పోతురాజు జ్ఞాపకార్థం మోతుకూరి సుభాష్ లు అందజేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు మెమెంటోలను డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగిశెట్టి సాంబశివరావు (లహరి) రాము, బుజ్జి, మదీనా భాష, ప్రసన్న, కాజా రాజశేఖర్ స్వామి తదితరులు ఉన్నారు.

## రాజీవ్‌గాంధీ స్ఫూర్తి సేవా పురస్కారం అందుకున్న 'మద్దాళి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్, శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ మద్దాళి మాధవరావుకు గ్రేస్ ఫౌండేషన్, హైదరాబాద్ మరియు లిటిల్ చాంప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ స్ఫూర్తి ఇంటర్‌నేషనల్ సేవా పురస్కారాన్ని హైదరాబాద్ గ్రేస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కె.షాలిమ్ రాజు మరియు లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా, సెక్రటరీ కె.బుచ్చేశ్వరరావు, ఎం.ఎన్.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ కె.రవిబాబు చేతుల మీదగా మద్దాళి మాధవరావుకు జాతీయ సేవా పురస్కారంతో పాటు మెమెంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడతూ చీమకుర్తి పట్టణంలో 1997 సంవత్సరంలో శ్రీ అభయ కళారాదన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు అభయ సేవా ఫౌండేషన్‌ను స్థాపించి, షుమారు రెండు వేలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో 500కు పైగా జాతీయ సేవా పురస్కారాలతో పాటుగా ఢిల్లీ, మరియు చె న్నై, బెంగుళూరు తెలంగాణా రాష్ట్రాలలో 5 సార్లు గౌరవ డాక్టరేట్లుతో పాటు 25 రజిత పతకాలు సాధించారు. అంతే కాకుండా ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. త్వరలో ఆయన విగ్రహం ప్రక్కనే దాతల సహకారంతో గానగందర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మద్దాళి మాధవరావు విలేకర్లకు తెలిపారు. జాతీయ సేవా పురస్కారం అందుకున్న మద్దాళి మాధవరావును పట్టణ ప్రముఖులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థలు, సాహిత్య సంస్థలు, సంగీత ప్రియులు మద్దాళి మాధవరావుకు అభినందనలు తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామం వేంచేసి ఉన్న పోలేరమ్మ ఆల యంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కలు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండాలైన సింగరాయ కొండ, కొండేపి, పొన్నలూరు, టంగుటూరు మండలం నుంచి అధిక సంఖ్యలో భక్తుల అమ్మవారి ఆలయంలో చేరుకుని భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ ఈవో ఆర్.శివ శంకర్ తెలిపారు.



## భావితరాల భవిష్యత్తు
# చంద్రబాబుతోనే సాధ్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భావితరాల భవిష్యత్తు చంద్రబాబు నేనని జిల్లా టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. భావితరాల భవిష్యత్ కోసం ఆయన సింగరకొండ నుండి శ్రీశైలం సైకిల్ యాత్ర చేపట్టారు. అందులో భాగంగా ఐదు రోజు చింతలపూడి, పెద్ద ఊళ్ళగల్లు గ్రామాలలో సైకిల్ యాత్ర ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్ర నుండి విభజన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారు అని అన్నారు. టీడీపీ హయాంలో ఎంపీలు అందరు అంధప్రదేశ్ సమస్యలు గురించి పార్లమెంట్‌లో మాట్లాడే వారు అన్నారు. రైల్వే జోన్, పోలవరం నిర్మాణం, రాజధాని అమరావతి, కోస్టల్ కొరిదార్ ఇలాంటివి అన్ని సాధించడంలో వైసీపీ ప్రభుత్వం విపలైమంది అన్నారు. అభివృద్ధిలో టీడీపీ హయాంలో శర వేగంగా జరుగుతుంటే, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని చెడ గొట్టడం చేయడం వైసీపీ అరాచకాలకి అడ్డు లేకుండా పోయింది అన్నారు. భవిష్యతే తరాలకు చంద్రబాబు నాయుడు గెలవడం ఎంతైనా అవసరం అన్నారు. కాబట్టి రాష్ట్ర భవిష్యత్ కోసం అందరం కలిసి చంద్రబాబు నాయుడును మనం ముఖ్యమంత్రిగా చేయడం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దామా కృష్ణ, ప్రసాద్, నవులూరి అంజయ్య, ఉల్లాగాళ్లులో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండవీటి బాలయ్య, రమణ రెడ్డి, మురళి, పేరయ్య, సాంబ, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మజూరీల పెంపు కోసం జరుగుతున్న
# చేనేత ధర్నాను జయప్రదం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల మజూరీలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం భట్టిప్రోలు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘాల ఐఖ్య కార్యాచరణ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం భట్టిప్రోలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, మర్రివాడ వెంకటరావులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు మంగళగిరిలో పెంచిన విధంగా పాత రేపల్లె తాలూకాలో మజూరీలు పెంచాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పోటీ పడలేక చేనేత కార్మికులు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలో మజూరీలు పెంచిన విధంగా నూటికి 15 శాతం మజూరీలు పెంచాలని కోరుతూ సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతున్న ధర్నాలో చేనేత కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని సత్యనారాయణ, బాలాజీ, వెంకటరావులు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, దొంతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ్ ప్రసాద్ తల్లికి
# నివాళులర్పించిన నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 6వ వార్డు రైల్ పేట దైతా వారి వీధి నందు నివాసముంటున్న వేగేశన నరేంద్ర వర్మ వ్యక్తిగత సిబ్బంది కందికట్టి రఘునాథ్ ప్రసాద్ తల్లి కందికట్టి రాజేశ్వరి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.

# వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

## పంచాయతీ నిధులను కాజేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే - ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దోపిడీ పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యమని, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ ంలో భాగంగా గిద్దలూరు మండ లం, నరవ గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను మహి ళలకు ప్రజలకు వివరించి కరపత్రా లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిర ంగ సభలో మాట్లాడుతూ గ్రామాల్లో నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ నాలుగు న్నర ఏళ్ళలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పంచాయతీ నిధులను కూడా స్వాహా చేసిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానిదే నన్నారు. వైసీపీ అరాచక దోపిడీ పాలనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే చంద్రబాబుకి మద్దతుగా నిలవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బా రెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూ దన్ యాదవ్, కుసుమ మాల మహానంది యాదవ్, గోడి ఓబుల్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కంచంరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, దామిరెడ్డి పాండు రం గారెడ్డి,



దామిరెడ్డి రమణారెడ్డి, సూర రంగారెడ్డి, కందుల రాములు, దామిరెడ్డి రమణారెడ్డి, దొనపాటి నాగేశ్వరరావు, పల్లా నందయ్య, ఓ.వెంకటరెడ్డి, వైజా జయప్రకాష్ రెడ్డి, ఈదుల భూపాల్ రెడ్డి, చిలకల రమణ, పిట్టం వెంకటేశ్వర్లు, జన సేన నాయకులు వీరిశెట్టి బాల కృష్ణ, బాబాయి, జిల్లెల్ల భూపాల్ రెడ్డి, దామిరెడ్డి పాండు, బూనబో యిన శేఖర్ యాదవ్, ఈదుల రామకృష్ణా రెడ్డి, మరియు మాజీ సర్పంచులు కడియం శేషగిరి, బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, గొంటు బ్రహ్మ రెడ్డి, చేరెడ్డి రసూల్ రెడ్డి, బద్రి నాగే శ్వర రెడ్డి, గుంటిక కొండయ్య యా దవ్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న: డీఎస్పీ టి. వెంకటేశులు

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ రవాణా శాఖ కార్యాలయం నందు రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా ఆదివారం బాపట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చిన రవాణాశాఖ అధికారులు రంగారావు, ప్రసన్నకు మారి.ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి టి.వెంక టేశులు రోడ్డు ప్రమాదాలలో చనిపో యిన బాధితులకు క్యాండిల్ లతో మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పి టి.వెంకటేశులు మాట్లాడు తూ రహదారి ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోతే అతని కుటుంబం కాకావి కలం అవుతుందని అన్నారు. సమా జంలో నానాటికి ప్రమాద మర ణాలు పెరిగిపోతు న్నాయని వాహన దారులలో అవగాహన లోపమే ప్రమాదాలకు కారణం అన్నారు. వాహనదారులు పరిమితికి మించి వేగంగా ప్రయాణించడం, మద్యం సేవించి



వాహనం నడపడం, లైసెన్స్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వివాహనాలు నడిపి ప్రమాదాలకు కారకలవుతు న్నారన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ డం వలన ప్రమాదాలు అధికమవు తున్నాయని ప్రయాణికులను ఎక్కించుకోవాలనే తొందరలో ఆటో డ్రైవర్లు రహదారి భద్రత నియ మాలు పాటించడం లేదన్నారు. అలాగే ప్రమాదం జరిగిన ప్రమాద బాధితుడిని వెంటనే వైద్యశాలకు చేర్చాలన్నారు. స్థానికులు ప్రమాద బాధితులను వైద్యశాలకు చేర్చితే కేంద్ర ప్రభుత్వం వారికి 5000 రూపాయలు నగదు కూడా బహుమతిగా అందిస్తుందని తెలిపారు. వైద్యశాలకు చర్చిన వారిపై ఎలాంటి పోలీసు ఒత్తిడి ఉండదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి రంగారావు, ప్రసన్న కుమారి, ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారంశ్రీమతి ఇందిరా గాంధీ మాజీ ప్రధానమంత్రి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దిశచట్టం గురించి, సాధికార వ్యవస్థ గురించి చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంకు ఉపాధ్యాయులు కోటి మోహన్ మరియు ఎం ప్రకాష్ మరియు పాఠకులు పాల్గొనడం జరిగినది. ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు పాటల పోటీలు తదుపరి బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలకు జడ్పీహెచ్ హైస్కూల్ తర్లుపాడు, చెన్నరెడ్డి పల్లె జడ్పీహెచ్ఎస్ స్కూల్, మీర్జాపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్, లూథరన్ పాఠశాల విద్యార్థులు ఈ ఫోటోలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

# క్రికెట్ చూస్తూ టీవీలకు అతుక్కుపోయిన ప్రజలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ క్రికెట్ పోటీలలో చివరరోజు ఆదివారం టీమిండియా ఆస్ట్రేలియా మ్యాచ్ ఆసక్తికరంగా ఉండడంతో మండల ప్రజలు టీ స్టాల్ వద్ద గుమ్మి కుడి ఇండియా గెలవాలని కోరుకుంటూ టీవీల వద్ద ప్రజలు చర్చించుకుంటూ భారత్ గెలుస్తుందని ఆశిస్తూ ప్రజలు కోరుకుంటున్నారు. మొదట టస్ గెలిచిన ఆస్ట్రేలియా ఫీల్డింగ్ ఎంచుకొని భారతకి బ్యాటింగ్ ఇవ్వడంతో ప్రజలలో భారత్ గెలుస్తుందని ఆనంద ఉత్సవాల నడుమ 240 వద్ద ఆల్ అవుట్ అవడంతో కొంత నిరాశ చెందిన ఆశావాహులు కొంత నిరాశ చెందినప్పటికీ భారత గెలుస్తుందని ధీమాగా ఉన్నారు.



## బాలల హక్కుల వారోత్సవాలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వాల పాడు గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలలో ఐసిడియస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ బాల్య వివాహలు వాటి వల్ల జరిగే అనార్ధాలు, ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. ప్రధాన హక్కులైన జీవించే హక్కు, రక్షణ హక్కు, భాగస్వామ్య హక్కు, అభివృద్ధి చెందే హక్కుల గురించి విద్యార్ధులకు అర్ధవంతంగా వివరించారు. అనంతరం క్రీడాపోటీలు నిర్వహించి గెలు పొందిన విద్యార్థినీలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్ శశిరేఖ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ ఎర్ర చందనం కూలీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఎర్రచందనం కూలీలు ఆదివారం సాయంత్రం సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో ఎర్రచందనం కూలీలను తిరుపతి టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. వీరంతా తమిళనాడుకు చెందిన ఎర్రచందనం కూలీలుగా గుర్తించారు. వీరు చిత్తూరు తమిళనాడు బార్డర్లో తమిళనాడు ట్రాన్స్పోర్ట్ సిబ్బంది వీళ్ళని వెంబడించారు వీరంతా ట్రైన్‌లో ఒంగోలు రైల్వే టేషన్‌లో దిగారు. అక్కడ నుండి వీరంతా లారీని బాడుగకు మాట్లాడుకుని ఒంగోలు నుండి బయలుదేరారు. వీరిని వెంబడిస్తున్న టాస్కోఫర్స్ సిబ్బంది సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద లారీని ఆపి సంతనూతలపాడు పోలీస్‌లు సహాయంతో 30 మంది ఎర్రచందనం కూలీలను అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు పరారయ్యారు. పట్టుబడ్డ కూలీలను తిరుపతి ట్రాన్స్పోర్ట్ సిబ్బంది తీసుకువెళ్లారు.

## వెన్నం శ్రీనివాసరెడ్డికి ముత్తుముల, బెల్లంకొండ ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పాములపల్లె గ్రామంలో ఆనారోగ్యంతో మరణించిన వెన్నం శ్రీనివాసరెడ్డి భౌతికకాయానికి గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబులు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు పలువురు టీడీపీ, జనసేన నాయకులు నివాళు లు అర్పించారు.

# ఏపీలో రహదారులన్ని అస్తవ్యస్థం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులన్ని అధ్వానంగా అస్తవ్యస్తంగా తయారైయా యని మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య అన్నారు.ఆదివారం టిడిపి,జనసేన కార్యకర్తలతో కలిసి రావికంపాడు గ్రామ పరిసరాలలోని రోడ్డు లను సందర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్లు గడిచినప్పటికీ రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి కనరావడంలేద న్నారు. ఆంధ్రప్రదేశ్ రోడ్లను గురించి పక్క రాష్టాలు హేళన చేస్తున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టదా అంటూ వెంకట సుబ్బయ్య ప్రశ్నించారు. రానున్నా ఎన్నికల్లో టీడీపీ పార్టీ ని అఖండ విజయంతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుని దేశం లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,మైనేని మురళీకృష్ణ,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,దండే వెంకట సుబ్బా రావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,జనసేన



పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఊస రాజేష్,చేబ్రోలు బోడియ్య, చెన్నయ్య, దాది సీతారామ య్య,బండారు సూరిబాబు, లంకోజి మల్లేశ్వర రావు, వెలివెల ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ హాస్పటిల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దత్తత గ్రామం అయిన ఈదుమూడిలో 'మనం - మన ఊరు - మన ఈదుమూడి' సేవా సంస్థ వ్యవస్థాపకులు కావూరి వాసు సహకారంతో ఆదివారం నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో ఉచిత మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 'నెల నెల ఆరోగ్య సిరి' కార్యక్రమంలో ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం జరిగే ఉచిత



వైద్య శిబిరంలో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి సుమారు 250 మందికి వారి ఆరోగ్య సమస్యల మీద వైద్యుల చే వైద్య సేవలు, సలహాలు సూచనలు అందించారు. ఇందులో బీపీ,షుగర్, ఈసీజీ గుండె పరీక్ష, నరాల పరీక్షలు చేసి అందరికి ఉచితంగ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావూరి వాసు, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు జనరల్ ఫిజీషియన్ డాక్టరు.సానల ధీరజ్ బాబు, జనరల్, లేపరోస్కోపిక్ సర్జన్ డాక్టరు సున్నపు విజయ్ కుమార్, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ నందలూరు సరయు, ఫీజియోథెరఫీ డాక్టర్ పొక్కిన ఏడుకొండలు, డాక్టరు దుష్యంత్, అలాగే హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, రవి, నాగరాజు, సిబ్బంది, ఈదుమూడి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరల తదుపరి ఉచిత వైద్య శిబిరం డిసెంబర్ నెల మూడవ ఆదివారం 17వ తేదీన నాడు జరుగునని తెలిపారు.

# ప్రపంచాన్ని వణికిస్తున్న పెనుభూతం ఈ-వేస్టేజ్

**ఈ వెస్టేజ్ నిర్ములన కార్యక్రమానికి అందరు సహకరించాలి ◆ ఈ-వేస్టేజ్ 316హెచ్ జిల్లా కో-ఆర్డినేటర్ లయన్ నైనాల రామకృష్ణ**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచాన్ని ప్రస్తుతం వణికిస్తున్న పెనుభూతం ఈ-వేస్టేజ్ అని 316హెచ్ ఈ వేస్టేజ్ జిల్లా కో ఆర్డినేటర్ లయన్ నైనాలా రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పొన్నూరులో జరిగిన 316హెచ్ జిల్లా మొదటి కేబినెట్ సమావేశం లో అయన ప్రశాంగిస్తూ ప్రపంచంలో అనేక సమస్యలున్నాయని, కానీ వాటిలో ఈ వెస్టేజ్ పెనుభూతం లా మారిందని, అవి కనుక భూమిలోకి వెళ్తే అందరికి ప్రమాదం అని, ఇండ్లలో, మన పరిసరాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్ధాలు, కంప్యూటర్ వస్తువులు, ఎల్ ఈ డి లైట్లు లాంటివి ఉంటే వాటిని తమకు పంపితే వాటిని సద్వినియోగం చేసి ప్రపంచనికి జరిగే హానిని కొద్దిగినా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ లయన్ మేళం కృపానందం, హనరారి కమిటీ చైర్మన్ వంకా రవీంద్ర , ఈ-వెస్టేజ్ కి సంబంధించిన కరపత్రాలు, పత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో లయన్స్ బాధ్యులు లయన్స్ ఎం వి ఎల్ నరసింహారావు, జీఎల్‌టి కో ఆర్డినేటర్ లయన్, ఆర్. లక్ష్మి నారాయణ, లియో క్లబ్స్ చైర్మన్ సోమినేని సురేష్, జడ్సి ఎస్ వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ లంకా ప్రసన్న కుమార్, కేబినెట్ సెక్రటరీ, ట్రెజరర్, సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి గాలిగోపుర నిర్మాణానికి

# పోరుమామిళ్ల విజయలక్ష్మి విరాళం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గాలిగోపుర నిర్మాణ నిమి త్తం ఒక లక్ష 11 వేల 116 రూపా యలను శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు టీడీపీ ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోరు మామిళ్ల విజయలక్ష్మి అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీ కృష్ణ, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్



డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, వైసీపీ యువ నాయకులు కుందూరు కృష్ణ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయంలో 56 వారోత్సవాలు సందర్భంగా ఆరవ రోజు మహిళా దినోత్సవ సందర్భంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సుశీల, ఎన్.ప్రమీల, డి.కొండమ్మ, జ్యోత్స్న, గ్రంథ పాలకుడు అల్ల భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు



పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులకు పరుగు పందెం, త్రాడట, తదితర పోటీలు నిర్వహించారు.



## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న కుందేరు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అధికారులకు సూచించారు. చీరాల నుంచి వేటపాలెం వరకు ఉన్న కుందేరు వంతెన లను, కాలువలో జరుగుతున్న అభివృద్ధి పనులను కరణం బలరాం ఆదివారం అధికారులు మరియు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు తమకున్న తాగునీరు, విద్యుత్ సమస్యలను కరణం బలరాం ధృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేసి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నేతాజి, డ్రైనేజి డీఈ సుబ్బారావు, ఏఈలు కాలేష, రామ్‌కుమార్, పంచాయితీ సెక్రటరీలతో పాటు మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పృధ్వి ధనుంజయ్, దొనెంపూడి తిమోతి తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతల మయం

### టిడిపి-జనసేన ఉమ్మడి పార్టీల నాయకులు

పర్చూరు, మేజర్‌న్యూస్: అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రంలోని రోడ్డు అన్నీ గుంతల మయం అయ్యాయి అని తెలుగుదేశం మరియు జనసేన నాయకులు ఆరోపించారు. మండలంలోని నూతలపాడు గ్రామం నుంచి చింతగుంట పాలెం గ్రామం వరకు ఉన్న రోడ్డును ఆదివారం టిడిపి-జనసేన నాయకులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరుపార్టీల



నాయకులు మాట్లాడుతూ పాలన చేపట్టిన నాటి నుంచి నేటి వరకు వైసీపీ ప్రభుత్వం ఇంత వరకు ఒక్క రోడ్డు గురించి కూడా పట్టించుకోలేదని మండి పడ్డారు. క్షక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రతిపక్షం లేకుండా చేయాలని దురుద్ధేశ్యంతో వైసీపీ పాలన చేస్తుందే తప్ప రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనంటే టిడిపి, జనసేన పార్టీలు అధికారంలోకి రావాలని, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన పార్టీలు భారీ మెజార్టీతో పాలన చేపట్టబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షంషుద్దీన్,మతిని శేఖర్‌బాబు, శేష బ్రహ్మాచారి, కోదూరి శ్రీహరి, విన్నకోట సతీష్, బాజి, మస్తాన్‌వలి, ఏవీ కృష్ణారావు, కొండగట్టు శివ, కొల్లా శ్రీరాంప్రసాద్, చెరుకూరి చెంపయ్య, కనిగంటి సాంబశివరావు, సుబ్బరాయుడు, దాసి కిరణ్, బేతపూడి సురేష్, గనిపిశెట్టి రాజేష్, గ్రంధి రాజ, తెలగనేని వెంకటేష్, కలవ కూరి బసవేశ్వరరావు, విన్నకోట అజయ్, చిమట గణేష్, కంచేటి శ్రీహరి, షేక్ బాజి, తమ్ములూరి సుబ్బారావు, గ్రంధి రమణ తదితర టిడిపి-జనసేన నాయకులున్నారు.

## కరణం చొరవతో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: క్రికెట్ ప్రియులు ప్రపంచ కప్‌ను ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు ప్రత్యేక చొరవ చూపి భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేయించారు. స్థానిక



మున్సిపాలిటీ ఓపెన్ థియేటర్‌లో ప్రపంచ క్రికెట్ కప్ ఆదివారం ఫైనల్ మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులు వీక్షించేందుకు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను కరణం వెంకటేష్ బాబు ఏర్పాటు చేయించారు. బెడ్ రెస్టులో ఉండీ కూడా తన ఆరోగ్యం కంటే నియోజకవర్గ ప్రజల అభిరుచిని తీర్చేందుకు, వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కరణం వెంకటేష్‌బాబు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇండియా-ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్‌ను భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లో తిలకించేందుకు భారీగా ప్రజలు ఓపెన్ థియేటర్‌కు చేరుకుని, కేరింతలలో క్రికెట్ మ్యాచ్‌ను ఆనందంగా వీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని క్రికెట్ అభిమానులు కరణం వెంకటేష్‌కు ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.

# ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుదాం





అద్దంకి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుదామని జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రియాజ్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో అద్దంకి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు రియాజ్, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గొప్ప నిజాయితీపరుడని ఆయన కోసం ప్రతి జన సైనికుడు కష్టపడి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో పార్టీ నిర్ణయించినట్లుగా తెలుగుదేశం పార్టీతో సమన్వయంగా పనిచేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్, నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు, మహిళలు, జిల్లా కార్యదర్సులు ప్రోగ్రాం కమిటీ మెంబర్లు, తదితరులు హాజరయ్యారు.

## కరణం వెంకటేష్‌కు నాయకుల పరామర్శ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోధ హాస్పటల్‌లో చికిత్స అనంతరం బెడ్ రెస్టు తీసుకుంటున్న నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబును పలువురు నాయకులు



పరామర్శించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తమ నివాస గృహంలో బెడ్ రెస్టు తీసుకుంటున్న కరణం వెంకటేష్‌భాబును నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు కరణం వెంకటేష్‌భాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సూచనలు, సలహాలు అందజేసి, త్వరగా కోలుకుని నియోజకవర్గంలోకి పూర్తి ఆరోగ్యం తో అడుగిడాలని ఆకాంక్షించారు. కరణం వెంకటేష్‌బాబును పరామర్శించిన వారిలో బొనిగల జైసన్‌బాబు, కాసాని రాము, కోడూరి ప్రసాద్‌రెడ్డి, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీను, దాసరి రామకృష్ణ, బొనిగల శ్రీనివాసరావు తదితరులున్నారు.

## రాజంపేట ఎంపిని కలిసిన ఆవుల కృష్ణారెడ్డి



పొదిలి,మేజర్‌న్మూస్: రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిధున్‌రెడ్డిని ఆదివారం తాడేపల్లి కార్యాలయంలో ఏపిఆర్ గ్రూఫ్ ఛైర్మన్ ఆవుల కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎంపి మిధున్‌రెడ్డికి శాలువాలు కప్పి,పూలమాలలు సత్కరించారు. అనంతరం ఎంపి మిధున్‌రెడ్డితో ఏపిఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణా రెడ్డితో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపిఆర్ గ్రూప్ డైరెక్టర్లు ఆవుల సంజీవరెడ్డి.ఆవుల ప్రవీణ్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు ఆవుల చంద్రశేఖరరెడ్డి, ఆవుల జయరామిరెడ్డి,సంగు గోపాల్‌రెడ్డి,ముల్లా జిలానీబాష తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పర్చూరు, మేజర్ న్యూస్: పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు సూచించారు. ప్రపంచ టాయిలెట్స్



దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానికంగా నూతనంగా ఏర్పాటు చేసిన అదే విధంగా ఏర్పాట్లు జరుగుతున్న మరుగు దొడ్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, వంగ సామాగ్రి, పండ్లు, టాయిలెట్ క్లీనింగ్ మెటీరియల్స్, పారిశుద్ధ్యానికి సంబంధించిన కిట్లు బహుకరించారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సందానందరెడ్డి, గడిపాటి శ్రీనివాసరావు, ఆకుల వెంకటేశ్వరరావు, అడ్డగడ శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలోకి చేరిన వాడరేవువాసులు

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇతర పార్టీల నాయకులు పలువురు చేరడం తో వారిని నియోజకవవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. స్థానిక బైపాస్ రోడ్డు పక్కన ఉన్న టిడిపి కార్యాలయం వద్దకు ఆదివారం మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన నాయకులు పలువురు టిడిపి లోకి చేరేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలోకి చేరిన వాడరేవు గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ ఎంఎం కొండయ్య చేస్తున్న సేవా కార్య క్రమాల పట్ల ఆకర్షితులమై తెలుగుదేశం కండువాను కప్పుకున్నామన్నారు. పార్టీ గెలుపులో తమ వంతు పూర్తి బాధ్యత వహిస్తామని ఈ సందర్భంగా వాడరేవు గ్రామానికి చెందిన పలువురు నాయకులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మడద సంగీతరావు, మడద వేదాంతం, పుక్కళ్ళ నాగరాజు, సూరాడ బులాకు, పుక్కళ్ళ మహేష్, మడద పౌలు, గరికిన యాకోబు, గేదెల మహేంద్ర తదితరులున్నారు.

## పోతుకట్ల గ్రామస్తుల ఔధార్యం

పర్చూరు, మేజర్ న్యూస్: గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయంగా ఉన్న ప్రధాన రోడ్లకు ఇరువైపుల ఉన్న చిల్ల చెట్లను తొలగించడం పట్ల పోతుకట్ల గ్రామస్థులు తమ ఔధార్యాన్ని చాటుకున్నారు. పర్చూరు-చెరుకూరు గ్రామాల మధ్య ప్రధాన ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపుల ఉన్న అడవి తుమ్మ చొట్లను పోతుకట్ల గ్రామస్థులు యర్రా శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఆదివారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సంద



ర్భంగా యర్రా శ్రీహరిరావు మాట్లాడుతూ గ్రామస్థులు అంతా స్వచ్ఛం ధంగా చందాలు వేసుకుని ఇటు వంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రొక్లెయినర్ తో సుమారు 20 కిలో మీటర్ల దూరం వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న అడవి తుమ్మ చెట్లు, చిల్ల చెట్లను తొలగించడం కొంత ఖర్చుతో కూడిన అభివృద్ధి అయినప్పటికీ గ్రామస్థుల చొరవతో సాధ్యమైందని శ్రీహరిరావు అన్నారు. పాలకులు పట్టించుకోక పోయినప్పటికీ గ్రామస్థులు స్పందించి తమ గ్రామానికి వచ్చే ప్రధాన రోడ్డుపై ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవడం భాధ్యతగా భావించడం పలువురికి ఆచరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యర్రా శ్రీహరిరావుతో పాటు పంచాయితీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి ఇందిరాగాంధీ కీలకం

చీరాల, మేజర్ న్యూస్: భారత దేశపు తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నవ భారత నిర్మాణానికి కీలకంగా వ్యవహరించారని గ్రంధపాలకురాలు డి ధనమ్మ గుర్తు చేశారు. గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఇందిరాగాంధీ జయంతి అయిన రోజు అయిన నవంబర్ 19 ఆదివారంస్థానిక గ్రంధాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ సుబ్బారావు విద్యార్థులకు దిశా యాప్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ సుభాషిణి, రూపాదేవి, హరిప్రసాద్, పవని భానుచంద్రమూర్తి మాస్టారు, చుండూరి కృష్ణమూర్తి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ పైపుల దొంగలను పోలీసులకు అప్పగించిన రైతు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: సకాలంలో వర్షాలు లేక సతమతమవుతున్న వ్యవసాయదారులకు బోర్లను దొంగల బారి నుండి కాపాడు కోవడం ఒక సవాల్‌గా మారింది. ఈ తరుణంలో ఇటీవల మండలంలో పంటలు సాగు చేసుకున్న పొలాల్లో ఉన్నటువంటి డ్రిప్పులను, మోటార్లను, పైపులను, అంగళ్ళ వద్ద ఉన్న ఇనుప రేకులను దొంగలు అపహరించడంజరుగుతుంది. ఈ క్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన దొంగలను కనుక్కోవడం వారికి ఒక సవాల్‌గా మారింది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామునకలుజువ్వలపాడు గ్రామానికి చెందిన తెలగనేని తిరుపతయ్య అనే రైతుకు గ్రామానికి సమీపాన బోర్‌తో కూడిన వ్యవసాయ భూమి కలదు. ఆ రైతు సాగుచేసిన పంటకు నీరు కట్టుకునేందుకు తెల్లవారుజామున బోర్ దగ్గరికి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందినభూరుగుల ఏడుకొండలు, పెండెం హరికృష్ణ వీరు ఇరువురు మోటార్ పంపుసెట్లను లాగే ట్రాక్టర్ డ్రైవర్, మెకానికల్‌గా పనిచేస్తుండేవారు. దీన్ని ఆసరాగా చేసుకొని వారికి నచ్చిన చోటల్లా రైతుల మోటర్ పంపు చెట్లను, పైపులను అపహరించుకోవడం వారికి దినచర్యగా మారింది. దీంతో రైతులే కాదు పోలీసు వారు కూడా దొంగలను కనుగొనందుకు వారికి సవాల్‌గా మారింది. కానీ వారు ఇరువురు ఆదివారం తెల్లవారుజామున తెలగనేని తిరుపతయ్య కు సంబంధించిన బోర్నుండి మోటర్ పంపు చెట్టు ఒకటి, 20 అడుగుల పొడవు గల 12 ఇనుప పైపులు, పది అడుగుల ఇనుప పైపులు రెండు వీటన్నింటినీ వారు బోర్లు లాగే ట్రాక్టర్లో తరలిస్తుండగా తెల్లవారుజామున కరెంటు వచ్చినప్పుడు సాగుచేసిన పంటకు నీరు కట్టుకునేందుకు పొలం దగ్గరకు వచ్చిన తిరుపతయ్య ఈతంతాంగాన్ని అంత గమనించి రైతుల పొలాల్లో దొంగతనాలు జరిగేది ఈ మెకానికల్ వల్లనేనని గమనించి తర్లుపాడు మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై వేముల సుధాకర్‌కు ఫిర్యాదు చేసి వారిని అప్పగించడం జరిగినది. దీంతో ఎస్సై సుధాకర్ వారి వాహనంతో పాటు, వారిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వారి నుండి పూర్తి సమాచారం రాబట్టేందుకు పోలీసులు విచారిస్తున్నారు. త్వరలో వారిని కోర్టుకు హాజరు పరుస్తామని పాత్రికేయులకు తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుతం రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా ఉన్న తరుణంలో పరిచయస్తులే దొంగతనాలకు పాల్పడటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వీరు మండలంలో వ్యవసాయ బోర్లు ఉన్న రైతులందరికీ చిరకాల పరిచితులు కావడం విశేషం. కానీ ఇలాంటి వారికి సంబంధిత అధికారులు భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు జరగకుండా ఉండేందుకు వారిపై సమగ్రమైన విచారణ చేసి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించి వ్యవసాయ రైతులకు రక్షణ కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## కోటి సోమవారంతో కళకళలాడిన శైవాలయాలు



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : కార్తీక మాసం ఆదివారం కోటి సోమవారం కలిసి రావడంతో దేవాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు సంతమాగులూరు పరశు వేదేశ్వర స్వామి ఆలయంలో కొప్పరం ఏల్చూరు కొమ్మలపాడు వెల్లలచెరువు గ్రామాలలో న దేవాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు కుందుర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమ రాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్చక స్వామి రావిపాటి శేషగిరి శర్మ సుబ్బారావు శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహిం చినట్లు అర్చక స్వాములు తెలిపారు శ్రవణ నక్షత్రం రోజున కోటి సోమవారం గా పిలుస్తారని ఆరోజు చేసే ఒక దీపారాధన కోటి దీపాలతో సమానమని చేసే దానధర్మాలు కోటి దానాల ఫలితాన్ని ఇస్తాయని శివ పురాణంలో చెప్పబడినట్లు అర్చక స్వామి శేషగిరి శర్మ తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి వ్యాపారవేత్త దరిశి చినకాశయ్య కుమారుడు వెంకటమణికంఠ



విజయసత్యలక్ష్మిల వివాహం శనివారం రాత్రి జరగ్గా ఆదివారం సత్యనారాయణస్వామి వ్రతపూజా కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట పి.తిరపతయ్య, బోయినరాయుడు, షేక్ నాయబ్ రసూల్, సాయి, పలువురు పాల్గొన్నారు.

## సిట్ నిష్పక్షపాతంగా భూ కబ్జాలపై దృష్టి సారించాలి

**- మేయర్ గంగాడ సుజాత రాజీనామా చేయాలి**

**- మీడియాతో సిపిఐ నేతలు డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భూ కుంభకోణాలపై సిట్ నిష్పక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆదివారం సిపిఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు మాట్లాడుతూ భూ కుంభ కోణాలలో రాష్ట్రంలో మారు మోగుతుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకుల అండదం డలతో భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఊర చెరువు ప్రాంతంలో కళాక్షేత్రం నిర్మాణం కోసం వదిలిన భూమి కబ్జాల కు గురైన పట్టించుకున్న నాధుడు లేడ న్నారు. కర్నూల్ రోడ్ లోని పేర్నమిట్ట సమీపంలోని బంగారయ్య వాగు, చాకలి కుంట, దాని పక్కనే ఉన్న ఎన్ఎస్పి కాలువ ఆక్రమణలకు గురైంది అన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడి కులాన్ని అడ్డుపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న ఒంగోలు నగర మేయర్ సుజాత తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఒంగోలు నగర నాయకులు ఎస్ డి సర్దార్ మాట్లాడుతూ భూ కుంభకోణాలలో అధికార పార్టీకి చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, రాజకీయాలకు అతీతంగా సిట్ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూకంపం కోణాలలో దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఒంగోలు నగర సమితి నాయకులు ఇస్తర్ల నరసింహ, కె అంజయ్య, కల్లూరి లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.




## ముస్లీం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖాసీం వలికి ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ఎంసీఏ భవన్‌లో ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్‌కె ఖాసిం వలికి అభినందన సభ ఎస్‌కె అల్లభక్షు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగ శరావు, మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, లోక్ సత్తా పార్టీ రాష్ట్రం నాయకులు రఫీ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిట్టీమాల సంపత్ కుమార్లు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల భేరి జాతీయ అధ్యక్షులు చప్పిడి ప్రితం, మాల యువసేన జిల్లా అధ్యక్షులు మేడి కొండ సాగర్, చీరాల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నీలం శక్తి ప్రదీప్ మాదిగ, చైతన్య వేదిక అధ్యక్షులు తేళ్ళ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో రోటరీ

అద్దంకి, మేజర్‌న్యూస్: సమాజానికి అవసరమైన సేవలు అందించడంలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని రోటరీ మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. సింగరకొండ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులకు అవసరమైన నాలుగు వేలు విలువచేసే పేపర్ బండిల్స్, పెన్నులు అందించారు. వీటిని వడ్లమూడి జస్వంత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి వడ్లమూడి అనిల్ కుమార్ సౌజన్యంతో అందజేయడం జరిగిందని రోటరీ మాజీ అధ్య క్షులు శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా హర్షవర్ధన్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 1200 విలువచేసే వాటర్ పైపును బహూకరించారు. సమాజ సేవలో రోటరీ ఎల్లప్పుడూ ముందుంటుందని సంస్థ సేవలను సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి, రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, మహమ్మద్ రఫీ, నూరు తదితరులున్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర



దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం ప్రధానఅర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చైర్మన్, ఇఓ ప్రత్యేకవసతులు కల్పించారు. అదేవిధంగా కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్తీకదీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ట్రస్టుసభ్యులు మంచికంటి మధుసూదనరావు దంపతులు, జిలకర అంజనీదేవి నారాయణమూర్తి, ఎ.కొండమ్మ లక్ష్మయ్య, ఏలికా నాగమణి నాగేశ్వరరావు, స్థానికులు యస్.పి.నాయుడు, కె.వెంకటరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా జరపాలి

**- దళిత నేత నీలం నాగేంద్రం విజ్ఞప్తి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఈనెల 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం. నాగేంద్రం విజ్ఞప్తి చేశారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం



నాగేంద్రం మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్‌కు రాజ్యాంగ ప్రతిని అందజేశారన్నారు ఏళ్ల తరబడి విదేశీ పాలనలో ఉన్న భారతదేశాన్ని స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశాన్ని పరిపాలించడానికి రాజ్యాంగం అవసరమైందన్నారు విభిన్న ప్రాంతాలు కులాలు, మతాలు భాషలు సంస్కృతులు ఉన్న భారతదేశానికి అనువైన రాజ్యాంగం రాయటానికి అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. అంబేద్కర్ ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలను పరిశోధించి వివిధ దేశాలలోని ఉత్తమమైన అంశాలను భారతదేశానికి అనుకూలమైన చట్టాలను సంగ్రహించి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు లలో భారత రాజ్యాంగాన్ని గ్రంథత్వం చేసి భారతదేశ ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని అందించారన్నారు. దళిత సంఘాల ఆందోళనలతో 2017వ సంవత్సరం నుండి అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతూ అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన కొన్ని రాష్ట్రాలు రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలలో అధికారులు అంబేద్కర్ పట్ల అంటరానితనం పాటిస్తూ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికార పూర్వకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని, స్వచ్ఛందంగా జరపాలని దళిత సంఘాలకు అంబేద్కర్ వాదులకు నీలం నాగేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, ఆనంద్, కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆదర్శనీయం :ఈదా

### - డీసీసీలో ఘనంగా జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఇందిరా గాంధీ రాజకీయ జీవితం అందరికి ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ




సందర్భంగా ఈదా మాట్లాడుతూ దేశానికి తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి గరీబి హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. బ్యాంకుల జాతీయం చేసి దేశ ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆమె కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కో చైర్మన్ ఉద్దండ మల్లికార్జునరావు, పీసీసీ సభ్యులు ఎస్‌కె రసూల్, కొప్పోలు సుబ్బారావు, దేవిరెడ్డి ఆదినారాయణ, సుదర్శి రవి, తెలగలపూడి బుజ్జి, ఉంగరాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో సమానంగా చూడాలి

### - హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహిళలను మహిళలను అన్నిట్లో సమానంగా చూడాలని జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆదివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆరవ రోజున గ్రంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆరవ రోజున ఈ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు లేని రాజ్యమే లేదని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అదే రోజున మహిళా దినోత్సవ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం చేసుకోవటం గొప్ప విశేషం అన్నారు. ప్రతి మహిళ ఇందిరాగాంధీ అడుగుజాడలు నడవాలని హెచ్‌ఎం శ్రీనివాసరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జరుగుమల్లి పంచాయతీ సర్పంచ్ కె.పున్నారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు గ్రామంలో ఉన్న గ్రంథాలయం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ గ్రంథాలయంలో పలు పత్రికలు, పుస్తకాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసింహ మాట్లాడుతూ పాఠశాలకు సెలవు అయినా మహిళా దినోత్సవ కార్యక్రమాలకు పాఠశాల హెచ్‌ఎంతో పాటు



ఉపాధ్యాయులు కూడా రావడం గ్రంథాలయం నుంచి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత వారం రోజుల నుంచి గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంకు ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమం సహకరించినందుకు అభినందించారు.

## రోడ్లపై గోతులు కూడా పూడ్చని ప్రభుత్వం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ పాలకులకు రోడ్లపై ఉండే గుంతలు కూడా కనిపించడం లేదా అని కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గుంతల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడిగా గుంతల ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని బాలయోగి నగర్ నుండి స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చిన దాఖలాలు లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలును గుంతలు రోడ్డులో పడేసి బటన్ నొక్కుతూ, అభివృద్ధి పేరుతో నిలువునా మోసం చేస్తున్నారన్నారు. ఈ రహదారులు పై ప్రయాణం చేయాలంటే అనేక రకాల ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఈ కళ్ళులేని కాబోది జగన్ కి కనబడటం లేదా అని ప్రశ్నించారు. రాబోయే ఎలక్షన్లలో సైకో జగన్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య,మండల జనసేన అధ్యక్షులు రాజేష్,కొండేపి సమన్వయ కర్త కె.మనోజ్ కుమార్, నాయకులు, కూనపు రెడ్డి సుబ్బారావు, షేక్ సందనీ బాషా, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, అనంతరం 17 సంవత్సరాల పాటు సుదర్ఘ కాలం ప్రధానమంత్రిగా సమర్థవంతంగా పనిచేసి తద్వారా దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన గొప్ప నేత ఇందిరాగాంధీ అని, ఆ మహనీయురాలి ఆశయాల కోసం నేటితరం



యువత కృషి చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ పిలుపునిచ్చారు.ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మానసిక భగీరధుల పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జావిద్ అన్వర్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సమర్థవంతమైన పరిపాలన అందించి తద్వారా అంతర్జాతీయ సమాజానికి మార్గదర్శకంగా నిలచిన గొప్ప నేత, మానవతావాది ఇందిరాగాంధీ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి రామయ్య, శీలం రామకృష్ణ రెడ్డి, షేక్ ఇస్మాయిల్, సోషల్ మీడియా ఇంఛార్జి ఎస్‌కె.మతీన్ బాషా, ఫక్రుమియా, బొగ్గు రామిరెడ్డి, ఎస్‌కె.సమ్మధ్, ఎస్ కె.కబీర్, సమీర్, అంజి, సిద్దు, ఎస్‌కె.రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు



గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా నాయకుడు బడుగు వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం కనిగిరిలోని ఎంజీఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరిగింది. కనిగిరిలోని చెక్ పోస్ట్ దగ్గర నుంచి గుర్రపు రథంతో ఊరేగింపుగా పామూరు బస్టాండ్ సెంటర్ నుంచి ఎంజీఆర్ కళ్యాణమండపం వరకు మేళతాళాలతో తప్పెటలతో వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు ఆదివారం భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో 39 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు

## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

### - 3వ అంతస్తు నిర్మాణానికి వాస్తుపూజ

### - 27న శ్రీగిరిలో అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ చేశారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు



భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వహణలోని గో శాల, వేద పాఠశాల విస్తరణలో భాగంగా 3వ అంతస్తు నిర్మాణాన్ని వాస్తు పూజ చేసి ప్రారంభించారు. శ్రీగిరి ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, నీరజ ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 27 వ తేదీ సోమవారం ఉదయం 8.30 లకు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు.

## 'సంగ భాను మిత్ర' మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంగ భాను మిత్ర పీడితకులాల ప్రజల ఉద్యమాలకు నాయకత్వం వహించడమే కాకుండా కళాకారుడుగా తన కళారూపాలను ప్రజలకు, పల్లెలకు తీసుకొని వెళ్లి పీడిత కులాల ప్రజలను చతన్యవంతం చేశాడని సంగ భాను మిత్ర సంస్మరణ సభలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తి యు.టి.ఎఫ్.హాల్లో సంగ భాను మిత్ర సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభలో ప్రజా కళామండలి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జే.కోటి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌత్రపు రాఘవరావు, యాదవ రచయితల సంఘం జిల్లా కన్వీనర్ పిన్నిక శ్రీనివాస్, మాదిగ దండోరా జిల్లా నాయకులు బక్కా డేవిడ్‌రాజు, కౌన్సిలరు పాటిబండ్ల గంగయ్య, మాజీ ఎంపిటిసి ఏడుకొండలు, ఎరుకుల హక్కుల సంఘం జిల్లా నాయకులు పేరం శ్రీనివాసరావు, బహుజన నాయకుడు శంకర్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాదర్‌భాషా, అణగారిన కులాల ఐక్యవేదిక నాయకులు చింతలపాలెం బాబు, న్యాయవాది పాలెపోగు బాబురావు, కుల నిర్మూలన పోరాట సమితి మండల నాయకులు ఆరతోటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# 21న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 21వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు ఒంగోలు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లోని ఉన్న మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ప్రకాశం భవనంలో కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా లీడ్ బ్యాంకు వారు నిర్వహించు జిల్లా సలహా, జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. 11.30కి కలెక్టర్ వీడియో సమావేశ మందిరంలో జరుగు ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటు ఉంటారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 22వ తేదీన ఉదయం 11 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలులో కర్నూల్ రోడ్డులోని ఫ్లై ఓవర్ నుండి అద్దంకి బస్‌స్టాండ్ వరకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించు సామాజిక సాధికార యాత్ర ర్యాలీలో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 7 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# కన్నుల పండుగగా స్వామి వారి చక్రస్నానం

## వైభవంగా లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక శ్రావణి ఎస్టేట్స్‌లో కొలువైన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి మొదటి వార్షిక బహ్మోత్సవాలు ఆలయ కమిటీ నిర్వాహకులు కన్నుల పండుగగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులు



వేలాదాగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని తన్వయత్వం చెందారు, చివరిరోజైన ఆదివారం స్వామి వారి చక్ర స్నాన కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు,వెలిశెట్టి విజయగౌరి ,వరికుంట్ల అనిల్,సురేఖ దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేయడంతో తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు యక్కలి శేషగిరి రావు, శనగపల్లి నాగేశ్వరరావు, భాస్కర్,శ్రావణి నారాయణ,మాజీ మార్డు మెంబర్ రోళ్ళ శ్రీను,వెలుగు వెంకటేశ్వర్లు,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో పావులూరు కృష్ణారావు పెద్దకర్మని పురస్కరించుకొని నాగరాజుపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణారావు లేని లోటు తీరనిదని అన్నారు.వారి కుటుంబస్యులకు ప్రగాఢ



సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు కొర్రపాటి ఖజారావు, ఎఫెక్ట్ సంస్థ డైరెక్టర్ రోటరీ మాజీ అధ్యక్షులు జాస్తి వెంకట మోహన్ రావు, రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, కుర్ర వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా అయ్యప్ప స్వామి కలశ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం





- **స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు**
- **దీక్షా స్వాములకు నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు**
- **స్వామి వారికి విశేష పూజలు చేసిన టిటిడీ ట్రస్టు సభ్యులు శిద్ధా సుధీర్ ప్రత్యేక పూజలు**
- **అత్యధిక సంఖ్యలో పాల్గొన్న దీక్షా స్వాములు, భక్తులు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : చీమకుర్తి హరిహర క్షేత్రంలో శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, ఆయన సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి, టీటీడి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుదీర్ కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి వారికి మహా గణపతి పూజ, గంగ పూజ, మండపారాధన మహన్యాసక పఠనం, ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి సుగంధ, పంచామృత, క్షీర, పరిమళ, పుష్ప, పండ్ల రసాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన, మంగళహా రతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనం తరం ఛత్ర చామరాలతో, మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో శ్రీ అయ్యప్పస్వామి వారిని శ్రీ అయ్యప్పస్వామి అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. అనంతరం స్వాములకు నిత్య అన్నదానాన్ని ప్రారంభించారు.



నేటి నుండి ప్రతి రోజు సర్వ దీక్షా స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత నగరేశ్వర స్వామి వారికి ప్రాతకాలంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు స్వామి వారికి మారేడు దళార్చన నిర్వహించారు. సాయంత్రం నగరేశ్వర స్వామి వారికి విశేష పూజలు, కార్తీక దీపాలతో అలంకరణతో శివ నామ స్మరణతో హరిహర క్షేత్రం సాక్ష్యత్తు కైలాసన్ని తలపించింది. రాత్రి మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్పస్వామి మహా పడిభజన కార్యక్రమం సర్వ దీక్ష స్వాముల అయ్యప్ప స్వామి కీర్తనలతో స్వామి వారి మహా పూజ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు నెలబోట్ల రామకృష్ణ శాస్త్రి, అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట పూజా క్రతువులు నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మల అయ్యప్ప స్వామి సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు, భక్తులకు అల్పాహారం, అన్న ప్రసాదాల వితరణ అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, శిద్దా బాలాజీ,శిద్దా కాశీ విశ్వేశ్వర రావు నూకల సుబ్రమణ్యం, బొమ్మిశెట్టి కిరణ్, గ్రంధి శ్రీహరి, హనుమంతరావు చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, చీమకుర్తికి చెందిన ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# నాగార్జున విశ్వవిద్యాలయం కార్యవర్గసభ్యునిగా చందనరామేశ్వరరావు

## అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు వియ్యంకులు, కదిరి వ్యవసాయ ఉద్యాన విద్యాసంస్థల జాయింట్



సెక్రటరీ, రక్షితఫార్మా కంపెనీ అధినేత చందన ఆంజనేయ పట్టాభి రామేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా శనివారం యూనివర్శిటీ విసి, అధికారులు రామేశ్వరరావును సన్మానించి అభినందనలు తెలిపారు. కదిరిబాబురావు విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీగా ఉన్న చందనరామేశ్వరరావు నాగార్జున విశ్వవిద్యాలయం కార్యవర్గసభ్యులుగా నియమితులు కావడంపట్ల కదిరి వ్యవసాయ ఉద్యాన కళాశాలల వ్యవస్థాపకులు మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు, ఛైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కోశాధికారి కదిరిబాలకృష్ణ, సభ్యులు, కళాశాలల డీన్స్ డాక్టర్ ఎన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, పలువురు అభిమానులు అభినందనలు తెలిపారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

## తెదేపా, జనసేన సంయుక్తంగా నిరసన కార్యక్రమం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కొరిసపాడు మండలాల్లో తెలుగుదేశం జనసేన పార్టీల సంయుక్తంగా గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది పేరుతో నిరసన కార్యక్రమాలను ఆదివారం చేపట్టారు. అద్దంకి మండలం కోటికలపూడి రోడ్డు లో ఉన్న గుంతల వద్ద నేతలు నిరసన తెలిపారు. సైకోరాజ్యంలో రోడ్డు నాశనం అంటూ నినదించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచాడని ఇరుపార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా హయాంలో ప్రతి గ్రామానికి పట్టణానికి వాడవాడలా రోడ్లు వేయడం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పాలన మొత్తం అవినీతిమయంగా



మారిపోయిందని రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఒక్క రోడ్డు కూడా వేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్లు ఎలా ఉన్నాయో వైసిపి నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మాటలో చెప్పడం తప్ప అభివృద్ధి శూన్యమని అద్దంకి నియోజకవర్గంలో అధిక మొత్తంలో రోడ్ల పరిస్థితి గుంతల మయంగా మారిందని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రోడ్లు పూర్తి చేస్తామని పలువురు నేతలు తెలిపారు.